ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.20.09.2026 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. విదేశాల సైబర్ దాడులను, ఎటువంటి అంతరాయాలనైనా ఎదుర్కొనేందుకు భారత సెమీకండక్టర్ పరిశ్రమ సిద్ధంగా ఉండాలని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కోరారు.
2. రైల్వే భద్రతకు పెద్దపీట వేస్తూ లక్నో డివిజన్ పరిధిలో సుమారు 250 కోట్ల రూపాయలతో కవచ్ 4.0 అమలుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపింది.
3. అక్టోబర్ 1 నుండి సబ్సిడీ గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ల రీఫిల్స్ కోసం బయోమెట్రిక్ ఆధార్ ఆథెంటికేషన్ తప్పనిసరి అని ప్రభుత్వం తెలిపింది.
4. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

----------------------------

**VAISHNAW - SEMICONDUCTORS**

విదేశాల సైబర్ దాడులను, ఎటువంటి అంతరాయాలనైనా ఎదుర్కొనేందుకు భారత సెమీకండక్టర్ పరిశ్రమ సిద్ధంగా ఉండాలని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కోరారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి... చిప్‌లను డిజైన్ చేయగల దేశంగా భారత్ ఇప్పుడు ఎదుగుతున్నందున, తద్వారా తలెత్తే భౌగోళిక రాజకీయ నష్టాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇందుకోసం పరిశ్రమలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నీ సమన్వయంతో కలిసి పనిచేయాలని అన్నారు.

**S/B ASHWINI VAISHNAW**

**NSD**

--------------------------

**SEMICON INDIA**

**సెమికాన్ ఇండియా 2026** భారత్‌దేశపు ప్రతిష్టాత్మక సెమీకండక్టర్ సదస్సు ఐదవ ఎడిషన్, న్యూఢిల్లీలోని యశోభూమిలో నిన్న విజయవంతంగా ముగిసింది. సిలికాన్ నుండి ఎకోసిస్టమ్‌ను నిర్మించడం అనే ఇతివృత్తంతో జరిగిన ఈ మూడు రోజుల సదస్సులో 600లకు పైగా ఎగ్జిబిటర్లు పాల్గొన్నారు. వీటిలో దాదాపు 300 మంది అంతర్జాతీయ ప్రతినిధులు 150 మందికి పైగా వక్తలు పాల్గొన్నారు. జపాన్, దక్షిణ కొరియా, మలేషియా, నెదర్లాండ్స్, సింగపూర్, స్వీడన్ దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 6 దేశాల పెవిలియన్‌లతో పాటు, 12 రాష్ట్రాల పెవిలియన్‌లు సెమీకండక్టర్ రంగంలోని వివిధ అంశాలను ప్రదర్శించాయి. ఈ వేడుకలో మొత్తం 51 వేల 656 రిజిస్ట్రేషన్లు నమోదు కాగా, సుమారు 40 వేల మంది సందర్శకులు పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సెమికాన్ ఇండియాను ప్రారంభించి, విధాన చర్చలు, ప్రాజెక్ట్ ప్రణాళికల దశ నుండి వాణిజ్య సెమీకండక్టర్ ఉత్పత్తి వైపు భారత్ సాధించిన పురోగతిని కొనియాడారు.

**NSD**

**-------------------------**

**RAILWAY KAVACH**

ఈశాన్య రైల్వే పరిధిలోని లక్నో డివిజన్‌కు చెందిన 600 కిలో మీటర్లకు పైగా రూట్‌లలో 'కవచ్ వర్షన్ 4.0' అమర్చేందుకు భారతీయ రైల్వే ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం సుమారు 250 కోట్లు. దీనివల్ల రైళ్ల రాకపోకలకు భద్రతా మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయి. పశ్చిమ రైల్వేలోని ఉధ్నా-ఉకాయ్ సోన్‌గఢ్ సెక్షన్‌లో నాలుగు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి భారతీయ రైల్వే 133 కోట్లు మంజూరు చేసింది. ఈ బ్రిడ్జి భాగం ఓపెన్ వెబ్ గర్డర్‌తో నిర్మించబడుతుంది.. ఫోర్-లేన్ ఆర్‌ఓబీ నిర్మాణం వల్ల రోడ్డు ట్రాఫిక్ సులభతరం అవుతుందని, రైలు రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఉండదని పేర్కొంది.

**NSD**

**-------------------------**

**SITHARAMAN- FINANCE CONFERENCE CONCLUSION**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు, కార్యదర్శుల ముగింపు సదస్సుకు హాజరయ్యారు. వికసిత్ భారత్ వైపు భారతదేశ ప్రయాణానికి ఆర్థిక సహాయం అనే ఇతివృత్తంతో ఈ సదస్సు నిర్వహించబడింది. స్థూల ఆర్థిక దృక్పథం, వ్యవసాయ పరివర్తనకు నిధులు సమకూర్చడం, ఇంధన మార్పిడి వంటి కీలక అంశాలపై ఈ సెషన్‌లో చర్చించినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత్‌ను వికసిత్ భారత్ గా మార్చడంలో ఎదురయ్యే సవాళ్లను అర్థం చేసుకోవడానికి, భవిష్యత్తులో ఉన్న ముఖ్యమైన అవకాశాలను వినియోగించుకోవడానికి ఈ చర్చలు దోహదపడ్డాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. టీమ్ ఇండియా స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేసి వికసిత్ భారత్ సామూహిక లక్ష్యాన్ని సాకారం చేసుకుంటాయని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**NSD**

**--------------------------**

**LPG REFILL - BIOMETRIC**

అక్టోబర్ 1 నుండి సబ్సిడీ గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ల రీఫిల్స్ కోసం బయోమెట్రిక్ ఆధార్ ఆథెంటికేషన్ తప్పనిసరి అని ప్రభుత్వం తెలిపింది. సబ్సిడీతో కూడిన రిటైల్ విక్రయ ధరకు రీఫిల్స్ ను బుక్ చేసుకోవడానికి గృహావసరాల ఎల్‌పీజీ వినియోగదారులు బయోమెట్రిక్ ఆధార్ ఆథెంటికేషన్‌ను పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీనివల్ల సబ్సిడీ ఎల్‌పీజీ కేవలం అర్హులైన కుటుంబాలకు మాత్రమే చేరుతుందని, ప్రతి గ్యాస్ కనెక్షన్‌ను ఆధార్-ధృవీకరించిన వినియోగదారునికి అనుసంధానించడం ద్వారా, సబ్సిడీ గృహావసరాల సిలిండర్లను వాణిజ్య, పారిశ్రామిక అవసరాలకు దారి మళ్లించడాన్ని అరికట్టవచ్చని పేర్కొంది. ఇప్పటికే 27 కోట్ల 43 లక్షల మంది వినియోగదారులు ఈ ఆథెంటికేషన్‌ను పూర్తి చేసుకున్నారని పేర్కొంది. సిలిండర్ డెలివరీ సమయంలో, డిస్ట్రిబ్యూటర్ షోరూమ్‌లో, లేదా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ మొబైల్ యాప్‌ల ద్వారా ఈ ధృవీకరణను పూర్తి చేసుకోవచ్చు.

**NSD**

--------------------------

**PREZ-JUDGE APPOINTMENT**

ఢిల్లీ, జమ్మూ-కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్, కర్ణాటక హైకోర్టులకు 14 మంది జ్యుడీషియల్ అధికారులను - న్యాయమూర్తులు, అదనపు న్యాయమూర్తులుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపుల అనంతరం ఈ నియామకాలు చేపట్టినట్లు కేంద్ర న్యాయశాఖ వెల్లడించింది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తులుగా నివేదితా అనిల్ శర్మ, నిషా సహాయ్ సక్సేనాలు నియమితులయ్యారు. వీరితో పాటు మరో ఐదుగురిని ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా, ఒకరిని జమ్మూ-కాశ్మీర్, లడఖ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమించారు. అలాగే మనోజ్ ప్రసాద్, అఖిల్ కుమార్, రామ్ శర్మలు జార్ఖండ్ హైకోర్టు న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించనుండగా, కర్ణాటక హైకోర్టుకు మరో ముగ్గురిని అదనపు న్యాయమూర్తులుగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

**NSD**

--------------------------

**EVE IMD- WEATHER**

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మాహె, తమిళనాడు, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే రెండు రోజుల పాటు మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈశాన్య బంగాళాఖాతంలోకి రాబోయే మూడు రోజుల పాటు మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**NSD**

--------------------------

**NEPAL BHARATH**

నేపాల్‌కు భారత్ 11 టన్నుల సహాయ సామగ్రిని పంపించింది. ఇందులో ఔషధాలు, ఫోరెన్సిక్ వస్తువులు, గుడారాలు, పరిశుభ్రత కిట్లు, స్లీపింగ్ బ్యాగులు, ఇతర నిత్యావసర వస్తువులు ఉన్నాయి. ఈ సహాయ సామగ్రిని నేపాల్ అధికారులకు అందజేసినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. నేపాల్ కు భారత్ తన మద్దతును కొనసాగిస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

**-------------------------**

**RIJIJU- KORFBALL LEAGUE**

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నిన్న న్యూఢిల్లీలోని త్యాగరాజ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన కోర్ఫ్ బాల్ ప్రీమియర్ లీగ్ 2026 ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. దేశంలో కోర్ఫ్ బాల్ పట్ల ఆసక్తి పెరుగుతుందని, ఇలాంటి క్రీడలు యువతకు కొత్త అవకాశాలను కల్పించడంతో పాటు, ఫిట్‌నెస్, టీమ్‌వర్క్ ను ప్రోత్సహిస్తాయని, అలాగే దేశ వర్ధమాన క్రీడా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని మంత్రి అన్నారు.

**NSD**

**-------------------------**

**REV. ASIAN GAMES**

20వ ఆసియా క్రీడలు 2026లో భాగంగా ఈరోజు పలు విభాగాలలో భారతీయ అథ్లెట్లు పాల్గొంటారు. భారత్ కు చెందిన టెక్‌బాల్ ఆటగాడు క్విన్సీ డిసౌజా - జపాన్‌కు చెందిన యునా సకామోటోతో తలపడుతారు.. భారత షూటర్లు ఎలవెనిల్ వలరివన్, సోనమ్ మస్కార్, విదర్శ వినోద్ మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో పోటీపడనున్నారు. ఈ ముగ్గురు క్రీడాకారిణులు వ్యక్తిగత, టీమ్ పతకాల కోసం బరిలోకి దిగుతున్నారు. భారత మహిళల హాకీ జట్టు ఈరోజు గ్రూప్-స్టేజ్ తొలి మ్యాచ్‌లో ఉజ్బెకిస్తాన్‌తో తలపడనుంది. అలాగే పురుషుల హాకీ జట్టు ఇండోనేషియాతో పోటీ పడనుంది.

**NSD**

**-------------------------**

**SHUKLA 20.09.2026**

**VAISHNAW - SEMICONDUCTORS**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw has cautioned that the semiconductor industry should be prepared for cyberattacks and any kind of disruption by countries that do not want India to move up the semiconductor value chain. Talking to a media house in New Delhi, Mr Vaishnaw said India has to continuously be watchful of the potential geopolitical risks that will arise because it is now emerging as a country that can design and manufacture chips. He added that this will be seen as a threat by many other established players. Mr Vaishnaw said it is an industry which requires lots of effort on every front. He added that the industry, the government, and the state governments have to work in tandem.

**(S/B ASHWINI VAISHNAW**

**CB/Suparna/0442**

**SHUKLA MP-I 20.09.2026**

**LPG REFILL - BIOMETRIC**

Government has said that Biometric Aadhaar authentication is mandatory for subsidised domestic LPG refills from 1st October this year. In a statement, Petroleum and Natural Gas Ministry said that domestic LPG consumers will need to have completed Biometric Aadhaar Authentication to book refills at the regulated Retail Selling Price (RSP) with applicable subsidy. This ensures that subsidised LPG reaches only genuine and deserving households. Linking each connection to the Aadhaar-authenticated consumer will help prevent diversion of subsidised domestic cylinders for commercial and industrial use. It will remove duplicate and ineligible connections, and make subsidy delivery transparent and targeted. The Ministry said the process is not meant to deny LPG to any genuine household, and every eligible consumer has several easy ways to complete it. It said 27.43 crore consumers have already completed authentication and do not need to do anything further. Authentication can be completed at the time of delivery, at the distributor's showroom, or on Oil Marketing Company (OMC) mobile apps.

**CB/Suparna/0430**

**BISHAL NP-I 19.09.2026**

**RIJIJU- KORFBALL LEAGUE**

Parliamentary Affairs Minister Kiren Rijiju today attended the opening Ceremony of the Korfball Premier League 2026 at Thyagaraj Indoor Stadium, New Delhi. In a social media post, Mr Rijiju said that it was wonderful to witness the growing enthusiasm for Korfball in India. He said that sports like these open new avenues for the youth, promote fitness and teamwork as well as strengthen India’s growing sporting ecosystem.

**<><>ARZOO/SUPARNA/2104HRS**

**BISHAL NP-I 19.09.2026**

**SITHARAMAN- FINANCE CONFERENCE CONCLUSION**

Finance Minister Nirmala Sitharaman today attended the concluding session of the first meeting of the Conference of State Finance Ministers and Finance Secretaries of States and UTs. The Conference was held on the theme "Financing India’s Journey towards Viksit Bharat." The Finance Ministry said in a social media post that the sessions covered key themes such as the macroeconomic outlook, financing agricultural transformation, and financing the energy transition.

It added that the discussions provided a deeper understanding of the challenges ahead while highlighting the significant opportunities thatlie on India’s path towards becoming a Viksit Bharat. The Ministry further said that guided by the spirit of Team India, Centre and States will work together to realise the shared vision of Viksit Bharat.

**<><>ADITYA/SUPARNA/2100HRS**

**SHUKLA MP-I 20.09.2026**

**SEMICON INDIA**

SEMICON India 2026, the fifth edition of India’s flagship semiconductor conference, concluded successfully at Yashobhoomi in New Delhi yesterday. The three day conference under the theme “Silicon to Systems: Building the Ecosystem,” featured over 600 exhibitors. These included around 300 international participants, representatives from 52 countries, and over 150 speakers. Six Country Pavilions representing Japan, South Korea, Malaysia, the Netherlands, Singapore and Sweden, along with 12 State Pavilions, showcased different dimensions of the semiconductor value chain. The event recorded 51 thousand 656 total registrations and

cumulative footfall of about 40 thousand.

Prime Minister Narendra Modi had inaugurated SEMICON India and highlighted India’s progression from policy discussions and project planning to commercial semiconductor production. He interacted with young chip designers and students and virtually inaugurated commercial production lines at CDIL Semiconductor, Mohali, and Suchi Semicon, Surat.

The three days witnessed 56 MoUs, announcements and strategic initiatives, spanning semiconductor design, fabrication, advanced packaging, equipment and materials, power electronics, and Artificial Intelligence.

**CB/Suparna/0451**

**BISHAL EP-I 19.09.2026**

**EVE IMD- WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Coastal Andhra Pradesh, Karnataka, Kerala, Mahe, Tamil Nadu, Telangana, Andaman and Nicobar Islands tomorrow. The Met Department has predicted thunderstorms accompanied by lightning and gusty winds over Madhya Maharashtra, Odisha, Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal for the next two days. The Weather Department also advised Fishermen not to venture into the Andaman Sea from today till next Monday and the East central and adjoining northeast Bay of Bengal for next three days.

For Delhi, IMD has forecast a partly cloudy sky tomorrow. The maximum temperature in Delhi is expected to be around 33 to 35 degrees Celsius while the minimum temperature will hover around 23 to 25 degrees Celsius tomorrow.

**<><>ADITYA/SUPARNA/2038HRS**

**SHUKLA MP-I 20.09.2026**

**REV. ASIAN GAMES**

The 20th Asian Games 2026 will see several Indian athletes begin their medal hunt across multiple disciplines today. India's Teqball player Quimcy Dsouza will compete in the bronze medal match against Japan’s Yuina Sakamoto and have the first opportunity to open India’s medal account at the continental multi-sport event.

Later, Indian shooters Elavenil Valarivan, Sonam Maskar and Vidarsa

Vinod will aim for podium finishes in the women's 10m air rifle event. The trio will compete for both individual and team medals.

The Indian women's hockey team will also begin its campaign today, facing Uzbekistan in its opening group-stage match. The men's hockey team will take on Indonesia in their first match of the tournament.

**In today's cricket event, Indian women team will face Bangladesh in semifinal. The knockout match will start at 10:30 AM IST at the Aichi Prefectural Korogi Sports Park in Nisshin, Japan.**

**VISHAL/CB/NET/0547**